


# కరపత్రం

SINCE 2014

సోమవారం మే 26 2025 | సంపుటి :0 | సంచిక :223 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4

# ఆ రాష్ట్రాల అనుభవాలు వింటుంటే అద్భుతంగా ఉంది: ప్రధాని మోదీ ట్వీట్




- ఎన్డీయే పాలిత రాష్ట్రాల సీఎం, డిప్యూటీ సీఎంలతో ప్రధాని మోదీ సమావేశం దిల్లీలో నిర్వహించబడింది.
- మోదీ ఈ సమావేశంపై 'ఎక్స్' (ట్విటర్) వేదికగా స్పందించి, నీటి సంరక్షణ, విద్య, మహిళా సాధికారత, క్రీడలు తదితర అంశాలపై చర్చ జరిగినట్టు తెలిపారు.
- డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు ప్రజల వరకు పథకాలను సమర్థవంతంగా చేర్చాలని ప్రధాని సూచించారు.
- ఉత్తమ పాలనా పద్ధతులను అవలంబించాలి అని మోదీ నేతలకు సూచించారు.
- కుల గణన వెనుకబడిన వర్గాల అభివృద్ధికి దోహదపడుతుందన్న అభిప్రాయాన్ని పంచుకున్నారు.
- ఆపరేషన్ సిందూర్ విజయాన్ని దేశీయ రక్షణ సాంకేతికత విజయంగా మోదీ అభివర్ణించారు.

దిల్లీ: ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులతో దిల్లీలో జరిగిన సమావేశం ముగిసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా వారితో కలిసి దిగిన ఫొటోను షేర్ చేసిన ఆయన ఈ కీలక భేటీలో చర్చించిన అంశాల సారాంశాన్ని 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. "దిల్లీలో ఎన్డీయే సీఎంల కాంక్లేవ్‌లో పాల్గొన్నా. అనేక అంశాలపై సుదీర్ఘంగా చర్చించాం. నీటి సంరక్షణ, ఫిర్యాదుల పరిష్కారం, అడ్మినిస్ట్రేటివ్ ఫ్రేమ్‌వర్క్‌లను బలోపేతం చేయడం, విద్య, మహిళా సాధికారత, క్రీడలు, తదితర విభిన్న రంగాల్లో చేపడుతున్న ఉత్తమ పద్ధతులను ఆయా రాష్ట్రాలు ప్రదర్శించాయి. ఈ అనుభవాలను వినడం చాలా అద్భుతంగా ఉంది" అన్నారు.

దేశాభివృద్ధికి ఊతం ఇవ్వాల్సిన కీలక ఆవశ్యకతను గుర్తు చేసిన ప్రధాని.. డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు చేపట్టే పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా చూడాలని సూచించారు.




- కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సనత్‌నగర్‌లో ప్రజలతో కలిసి ప్రధాని మోదీ 122వ "మన్ కీ బాత్" ఎపిసోడ్‌ను వీక్షించారు.
- మోదీ చెప్పిన స్వచ్ఛత, యోగా, డయాబెటీస్ వంటి విషయాలను ఆచరణలోకి తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.
- "మన్ కీ బాత్" ప్రజలను జాగృతం చేస్తుందని, ఐక్యంగా నిలబెడుతుందని, ఆరోగ్యవంతమైన సమాజాన్ని రూపొందిస్తుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.
- ప్రధాని చేసిన సూచనలు, సలహాలు ప్రతి ఒక్కరూ తప్పకుండా ఆచరించాలని కోరారు.

మిగతాది 2లో

## కేసీ వేణుగోపాల్‌తో సీఎం రేవంత్‌రెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్ భేటీ



దిల్లీ: కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ ముగిసింది. పీసీసీ కార్యవర్గం కూర్పుపై ప్రధానంగా చర్చ జరిగినట్టు సమాచారం. దాదాపు గంట పాటు సాగిన భేటీలో రేవంత్‌రెడ్డితో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ పాల్గొన్నారు. రేపు మరోసారి కేసీ వేణుగోపాల్‌తో సీఎం భేటీ కానున్నారు.

## అన్న ఆధిపత్యాన్ని సవాల్ చేయడమే కవిత లక్ష్యం: భాజపా ఎంపీ లక్ష్మణ్



భారాసలో ఎలాంటి కోటరీ ఉందో ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలను బట్టి తెలుస్తోందని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు.

2లో..

## జపాన్‌ను అధిగమించి..

నాలుగో ఆర్థిక శక్తిగా భారత్: నీతి ఆయోగ్ సీఈఓ





2లో..




రోహిణికార్తెలో ఎండలు రోళ్లు పగిలేలా ఉంటాయని నానుడి . సూర్యభగవానుడు రోహిణి నక్షత్రంలో ఉన్న సమయంలో రోజు రోజుకు వేడి పెరుగుతుంది. ఈ కాలంలో ఎండలకు రోళ్లు, రోకళ్లు పగులుతాయని పెద్దలు చెప్పిన విషయం మన మనలో మెదలాడుతూ ఉంటుంది. ఈ ఏడాది రోహిణి కార్తె మే 25 న ప్రారంభమైంది. అయితే ఈ ఏడాది అకాల వర్షాలు, అల్పపీడనం కారణంగా వేసవి కాలం.. వర్షాకాలంగా

2లో..



## మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ ఆరోపణలపై విచారణకు ఆదేశించిన ప్రభుత్వం

మిస్ వరల్డ్ పోటీలపై మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ చేసిన ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.

2లో..

# కవిత లేఖ..

## కేసీఆర్‌తో కేటీఆర్ భేటీ

భారాస అధినేత కేసీఆర్‌తో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ భేటీ ఆయ్యారు.



సిద్దిపేట: భారాస అధినేత కేసీఆర్‌తో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ భేటీ ఆయ్యారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి ప్రత్యేకంగా కలిశారు. ఎమ్మెల్సీ కవిత లేఖ, అనంతర వ్యాఖ్యలు, సంబంధిత పరిణామాలు, రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ రెండో తేదీన నిర్వహించబోయే కార్యక్రమాలపై చర్చించనున్నట్లు సమాచారం.

## సంపాదకీయం

# అన్నాచెల్లెళ్ల వార్

అనగనగా రాజకీయాల్లో ఇద్దరు అన్నలు.. వారికి చెరో చెల్లి ఉన్నారు. ఆ ఇద్దరు అన్నల తండ్రులు ముఖ్యమంత్రులుగా పనిచేశారు. షరా మామూలే.. తండ్రుల అధికారాన్ని అడ్డుపెట్టుకొని సంపదను పోగేసుకున్నారు. సహజంగానే సంపద కోసం అన్నాచెల్లెళ్ల మధ్య విభేదాలు ఏర్పడ్డాయి. రక్తం పంచుకు పుట్టిన వాళ్లు బద్ధశత్రువులయ్యారు. ఒకరిపై ఒకరు కత్తులు దూసుకుంటున్నారు. తెలుగునాట వర్తమాన రాజకీయాలలో ఇదొక రసవత్తర ఘట్టం. ఆంధ్రప్రదేశ్‌లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబంలో చెలరేగిన కలహాలను ఇప్పటిదాకా చూశాం.. చూస్తున్నాం. తెలంగాణ రాజకీయాలలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంలో అదే సీన్ రిపీట్ కాబోతున్నది. తండ్రుల వల్ల సంక్రమించిన అధికారం, సంపదలో కుమార్తెలకు వాటా దక్కకపోవడం ఆ చెల్లెళ్ల ఆగ్రహానికి కారణమైంది. ఎన్టీఆర్ హయాంలో ఆడపిల్లలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని గుర్తుచేసుకోవాల్సిన సందర్భం ఇది. తండ్రులు అధికారంలో ఉన్నప్పుడు అన్నల చేతికి రాఖీలు కట్టి తమ మధ్య ఉన్న రక్త సంబంధాన్ని చాటి చెప్పినవాళ్లే ఇప్పుడు ఆ అన్నల ద్రోహాన్ని బయటపెడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆస్తుల పంపకంలో తనకు అన్యాయం చేస్తున్నారనీ, కోరుకున్న రాజ్యసభ సీటు కూడా ఇవ్వకుండా నిరాదరణకు గురిచేశారంటూ షర్మిల తిరుగుబాటు చేయడం చూశాం. ఈ ఆస్తుల గొడవలో తల్లి విజయలక్ష్మి కుమార్తె షర్మిలకు అండగా నిలవడం, వివాదాలు న్యాయస్థానాలకు చేరడం చూశాం. ఇప్పుడు తెలంగాణలో కేసీఆర్ కుటుంబంలో కూడా అంతఃపుర కలహాలు వీధికెక్కాయి. అధికారంలో ఉన్నప్పుడు పార్టీ వ్యవహారాలు, ప్రభుత్వ వ్యవహారాల్లో అన్న కేటీఆర్‌కు ఇచ్చిన ప్రాధాన్యం తనకు ఇవ్వడంలేదన్న అసంతృప్తి చెల్లి కవితలో ఎప్పటి నుంచో ఉంది. పుండు మీద కారం రాసినట్టుగా కేటీఆర్‌కు తోడు, అప్పటి ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్‌కు పార్టీలో ప్రాధాన్యం పెరిగిపోవడాన్ని కవిత జీర్ణించుకోలేకపోయారు. కేటీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయాలని ఒక దశలో కేసీఆర్ తలపోశారు. రేపో మాపో తాను ముఖ్యమంత్రిని కాబోతున్నానని కేటీఆర్ కూడా చెప్పుకొన్నారు. దీంతో అన్నపై పైచేయి సాధించడం ఎలా? అని కవిత అంతర్మథనం చెందారు. భారత రాష్ట్ర సమితిలో కీలక నాయకుడిగా ఉన్న హరీశ్‌రావును తనతో చేయి కలపవలసిందిగా కవిత ఒక సందర్భంలో కోరారు. అయితే ఈ విజ్ఞప్తిని అప్పట్లోనే హరీశ్‌రావు సున్నితంగా తిరస్కరించారు. మేనమామ కేసీఆర్‌ను ధిక్కరించే సాహసాన్ని హరీశ్‌రావు చేయలేరు అని పలు సందర్భాలలో రుజువైంది. తాజాగా పార్టీలో తన ప్రాధాన్యం తగ్గిపోయి కేటీఆర్ అంతా తానై వ్యవహరించడం హరీశ్‌రావుకు రుచించలేదు. 'కిం కర్తవ్యం' ఏమిటా అని ఆయన కొన్ని రోజులుగా మథనపడుతున్నారు. అదే సమయంలో భారతీయ జనతా పార్టీ అగ్ర నాయకత్వం నుంచి హరీశ్‌రావుకు ఆఫర్లు వచ్చాయి. అయినా ఆయన తొందరపడకుండా మౌనాన్ని ఆశ్రయించారు. కేసీఆర్ అపాయింట్‌మెంట్ కూడా హరీశ్‌రావుకు లభించని పరిస్థితి. దీంతో ఆయన బీఆర్ఎస్‌ను వీడతారని, బీజేపీ తీర్థం పుచ్చుకుంటారని ప్రచారం జరిగింది. ఫలితంగా కేటీఆర్ ఒక మెట్టు దిగి హరీశ్‌రావు ఇంటికి వెల్లి రాజీ కుదుర్చుకున్నారు. బావ%-%బావమరుదుల మధ్య తాత్కాలికంగా సఖ్యత కుదిరింది. ఎర్రవల్లి ఫాంహౌజ్ గేట్లు కూడా హరీశ్‌రావుకు తెరుచుకున్నాయి. ఈ నేపథ్యంలో తండ్రి కేసీఆర్‌కు తనయ కవిత రాసిన లేఖ లీకై కలకలం సృష్టిస్తోంది. శుక్రవారం రాత్రి అమెరికా నుంచి తిరిగి వచ్చిన కవిత ఆ లేఖ తానే రాశానని ధ్రువీకరించారు. తాను రాసిన లేఖ లీకైందంటే పార్టీలో పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చునని అన్నారు. తన తండ్రి దేవుడు అని, అయితే ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. కవిత చెబుతున్న ఆ దెయ్యాలు ఎవరో ఇప్పుడు తేలాల్సి ఉంది. కేసీఆర్‌ను అంటిపెట్టుకొని ఉంటున్నవారు కేటీఆర్, సంతోష్ కుమార్ మాత్రమే. ఈ ఇరువురు కాకుండా కొంత మంది ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు కేసీఆర్‌తో అంటకాగుతూనే ఉంటారు. అయితే రక్తం పంచుకు పుట్టిన కవిత కంటే వారి మాటలకు కేసీఆర్ అధిక ప్రాధాన్యం ఇస్తారని భావించలేం. కేసీఆర్‌కు సన్నిహితంగా మెలిగిన బయటివారు అనతికాలంలోనే ఆయనకు దూరమవడం పరిపాటే. ఈ కారణంగా కేసీఆర్ చుట్టూ ఉన్న దెయ్యాలు కేటీఆర్, సంతోష్‌కుమార్ అని భావించాల్సి ఉంటుంది. అధికారంలో ఉన్నప్పుడు.. ముఖ్యంగా చివరి రెండు సంవత్సరాలు పార్టీలో, ప్రభుత్వంలో అంతా తానే అన్నట్టుగా సంతోష్‌కుమార్ వ్యవహరించారు. ఈ పరిణామాన్ని ఒక దశలో కేటీఆర్ కూడా జీర్ణించుకోలేకపోయారు. రాజీ పడటానికి అలవాటుపడిన హరీశ్‌రావు ఈ పరిణామాన్ని పెద్దగా పట్టించుకోలేదు. అయితే కవిత మాత్రం అప్పట్లోనే తన అసంతృప్తిని దాచుకోలేకపోయారు. ఈ దశలో ఎన్నికలు జరగడం, బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోవడం జరిగింది. ఆ తర్వాత అటు తండ్రి వద్ద, ఇటు పార్టీలో కేటీఆర్ ప్రాధాన్యం పెరిగింది. సరిగ్గా ఈ దశలోనే ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో కవిత పేరు వెల్లడి కావడం, ఈడీ అధికారులు ఆమెను అరెస్టు చేసి జైలుకు పంపడం జరిగిపోయింది. కుమార్తెను జైలు నుంచి బెయిలుపై విడిపించుకోవడానికి అప్పట్లో కేసీఆర్ చేయని ప్రయత్నం లేదు. కేటీఆర్, హరీశ్‌రావులను ఢిల్లీలో మకాం చేయించి భారతీయ జనతా పార్టీ పెద్దల వద్దకు రాయబారాలు నెరిపించారు. బీజేపీతో పొత్తు పెట్టుకోవడానికి సిద్ధమని కూడా ఆఫర్లు ఇచ్చారు. అయితే బీజేపీ పెద్దల నుంచి సానుకూల స్పందన రాలేదు. తెలంగాణ ఏర్పాటు సమయంలో అప్పటి టీఆర్ఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేస్తానని నమ్మబలికిన కేసీఆర్, రాష్ట్ర ఏర్పాటు తర్వాత కాంగ్రెస్‌కు జెల్ల కొట్టడం బీజేపీ పెద్దలకు గుర్తుకొచ్చి ఉంటుంది. బీజేపీతో రాజీ ప్రయత్నాలు ఫలించకపోయినా మిగతా నిందితులతో పాటు కవితకు కూడా బెయిల్ వచ్చింది. ఆ తర్వాత కవిత కొంత కాలం పాటు పార్టీకి దూరంగా ఉండిపోయారు. ఇటీవలి కాలంలోనే ఆమె తిరిగి ప్రజల్లోకి వెళుతున్నారు. అయితే పార్టీలో తనకు పూర్వం లభించిన ప్రాధాన్యం కరువైంది. కేసీఆర్ కూడా ఆమెను పట్టించుకోలేదు. వరంగల్‌లో భారీగా ఖర్చు చేసి నిర్వహించిన రజతోత్సవ సభలో కూడా ఆమెకు ప్రాధాన్యం దక్కలేదు. అప్పుడు హరీశ్‌రావు కూడా రజతోత్సవ సభకు దూరంగానే ఉండిపోగా కేటీఆర్ సర్వం తానై వ్యవహరించారు. అదే సమయంలో పార్టీలో కవిత రీఎంట్రీని ప్రజలు హర్షించడం లేదని ప్రచారం చేశారు. దీంతో పార్టీలో తనకు చోటు లేదన్న అభిప్రాయానికి కవిత వచ్చారు.పార్టీ పగ్గాలు సోదరుడు కేటీఆర్ చేతికి చిక్కితే తన పరిస్థితి ఏమిటి? అని మథనపడ్డారు. ఈ నేపథ్యంలోనే కవిత సొంత పార్టీ ఏర్పాటు ప్రయత్నాలు చేస్తున్నారన్న ప్రచారం జరిగింది. ఈ దశలో తన కుమారుడు గ్రాడ్యుయేషన్ పట్టా అందుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకొని కవిత అమెరికా వెళ్లారు. అదే సమయంలో బీఆర్ఎస్ రజతోత్సవాలను అమెరికాలో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. ఈ ఉత్సవాలలో పాల్గొనడానికి కేటీఆర్ అమెరికా వెళ్లబోతున్నారు. అయితే అప్పటికే అమెరికాలో ఉన్న కవితను ఈ ఉత్సవాల గురించి ఎవరూ సంప్రదించలేదు. అమెరికాలో నివసిస్తున్న తెలంగాణ వారు కూడా ఆమెను పట్టించుకోలేదు. అదే సమయంలో రజతోత్సవ సభ ఏర్పాట్లను పర్యవేక్షించడానికి కేటీఆర్ తరఫున మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అమెరికా వెళ్లారు. సుమన్‌కు ఇచ్చిన ప్రాధాన్యం కూడా తనకు ఇవ్వకపోవడంపై కవిత ఆగ్రహంగా ఉన్నారని సమాచారం. ఈ నేపథ్యంలోనే వరంగల్ సభ తర్వాత తండ్రి కేసీఆర్‌కు కవిత రాసిన లేఖ గురువారం బయటకు పొక్కింది. కవిత అమెరికా నుంచి తిరిగి రావడానికి ఒక రోజు ముందు ఈ లేఖ లీక్ కావడం యాదృచ్ఛికం కాకపోవచ్చు. ఈ లేఖను ఎవరు లీక్ చేశారన్నది ఇప్పుడు తేలవలసి ఉంది. కేసీఆర్ చుట్టూ ఉన్న దెయ్యాలు ఈ లేఖను లీక్ చేశాయా? లేక కవితనే తన రాకకు ఒక రోజు ముందు వ్యూహాత్మకంగా లీక్ చేశారా? అన్నది తేలాల్సి ఉంది.

## పాక్ వంకర తోకను కత్తిరిస్తాం..
# కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి
ప్రధాని మన్ కీబాత్ 122 వ ఎపిసోడ్‌ను సనత్‌నగర్‌లో కేంద్రమంత్రి ప్రజలతో కలిసి వీక్షించారు. మోదీ చెప్పిన విధంగా స్వచ్ఛత, యోగా, డయాబెటీస్ లాంటి విషయాలను ఆచరణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ...మన్ కీ బాత్... ప్రజలను జాగృతం చేస్తుందని ఐక్యంగా నిలబెడుతుందని, ఆరోగ్యవంతమైన సమాజాన్ని రూపొందిస్తుందని చెప్పారు. ఇందులోని ప్రధాని చేసిన సూచనలు, సలహాలు ప్రతీ ఒక్కరూ తప్పకుండా ఆచరించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరారు.ఉగ్రవాదులు దాడిచేస్తే ప్రతి దాడి చేస్తామనే విధంగా .. మోదీ ప్రభుత్వం చేసి చూపించిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రాణాలు కోల్పోయిన వారికి గులాబీపూలతో.. క్యాండిల్స్ వెలిగించి నివాళులర్పించే విధానానికి మోదీ స్వస్తి చెప్పారని ... ఒక్కరిని చంపితే వంద మందిని చంపుతామనే విధంగా పహల్గాం దాడి తరువాత పాకిస్తాన్ ఉగ్ర మూకల శిబిరాలను భారత్ ధ్వంసం చేసిందని మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఆపరేషన్ సింధూర్ తో గట్టి సందేశం.. ఆపరేషన్ సిందూర్ తో 9 ఉగ్రస్థావరాలను పాక్ భూభాగంలోకి చొరబడి మరీ ప్రతీకారం తీర్చుకున్నామన్నారు. ఇందులో భారత సైనికుల పాత్ర కీలకమన్నారు. ఈ ఆపరేషన్ లో విశాఖకు చెందిన ఒక సైనికుడు కూడా ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఇటువంటి సమయంలో నిర్వహిస్తున్న తిరంగ యాత్రలు, ర్యాలీల్లో ప్రతీ ఒక్కరూ పాల్గొని దేశ ఐక్యతను చాటాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తాను కూడా అంబర్ పేట్, జూబ్లీహిల్స్, నాంపల్లి, ముషీరాబాద్ లలో ర్యాలీలు నిర్వహించానని చెప్పారు. ఉగ్రదాడులపై పాక్ 'కుక్క తోక వంకర' అన్నట్లే ప్రవర్తిస్తే ఆ తోకనే కత్తిరించేస్తామని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి హెచ్చరించారు.

## అన్న ఆధిపత్యాన్ని సవాల్ చేయడమే కవిత లక్ష్యం:
# భాజపా ఎంపీ లక్ష్మణ్

మొదటిపేజీ తరువాయి
దిల్లీ: భారాసలో ఎలాంటి కోటరీ ఉందో ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలను బట్టి తెలుస్తోందని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.
"కేసీఆర్‌ను స్వయంగా కుమార్తెనే కలిసే పరిస్థితి లేదని తెలుస్తోంది. కేటీఆర్‌ను సవాల్ చేస్తున్నట్లు కవిత లేఖ, వ్యాఖ్యలు ఉన్నాయి. కేటీఆర్ నాయకత్వాన్ని అంగీకరించేది లేదని ఆమె చెప్పకనే చెప్పారు. అన్న ఆధిపత్యాన్ని సవాల్ చేయడమే కవిత లక్ష్యమని తెలుస్తోంది. ఆమె లేఖలో కాంగ్రెస్‌పై ప్రేమ, భాజపాపై ద్వేషం కనిపిస్తోంది. సామాజిక తెలంగాణ గురించి ఆమె మాట్లాడటం విడ్డూరంగా ఉంది. ఎస్సీ, ఎస్టీ, బీసీలను పదేళ్లు పట్టించుకోని వారు ఇప్పుడు మాట్లాడుతున్నారు" అని లక్ష్మణ్ విమర్శించారు.

## మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ ఆరోపణలపై విచారణకు ఆదేశించిన ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: మిస్ వరల్డ్ పోటీలపై మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ చేసిన ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. సీనియర్ ఐపీఎస్ అధికారి శిఖా గోయల్, ఐపీఎస్ రెమా రాజేశ్వరి, సైబరాబాద్ డీసీపీ సాయిశ్రీ ఆధ్వర్యంలో విచారణ చేపట్టింది. మిస్ వరల్డ్ కంటిస్టెంట్‌లను అడిగి పోటీల నిర్వహణ తీరు, ఏమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా? మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ ఆరోపణల్లో ఏ మేరకు నిజం ఉందన్న వివరాలను అడిగి తెలుసుకుంటున్నారు. వీడియోలను సైతం రికార్డు చేస్తుండటం గమనార్హం. దేశ పరువు, ప్రతిష్ఠకు సంబంధించిన విషయం కావడంతో సీఎం నేరుగా ఎప్పటికప్పుడు విచారణ వివరాలను అడిగి తెలుసుకుంటున్నట్టు సమాచారం. కంటిస్టెంట్ లతోపాటు.. మిస్ వరల్డ్ సీఈఓ జూలియా మోర్లీ, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ నుంచి సైతం పోటీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిల్లా మాగీ పాల్గొన్న డిన్నర్‌లో ఎవరెవరు పాల్గొన్నారు, ఆరోజు ఆమెతో కూర్చున్న వారి పేర్లతో పాటు పూర్తి వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నారు.

### మిల్లా మాగీ ఆరోపణలివే..

'హైదరాబాద్‌లో ఉన్న సమయంలో ధనవంతులైన పురుష స్పాన్సర్లను అలరించాలనడంతో ఎంతో ఒత్తిడికి గురయ్యా' అంటూ మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్‌పై సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణపై గౌరవం పెరిగిందని, అతిథ్యం బాగుందని మెచ్చుకుంటూనే మేం పోటీలకు వచ్చామో, దేనికొచ్చామో అర్థం కాలేదు.. ఇవేం పోటీలని పేర్కొన్నారు. ప్రపంచ సుందరి-2025 పోటీల నుంచి అర్ధాంతరంగా వైదొలిగిన ఆమె ఇంగ్లాండ్ చేరిన తర్వాత చేసిన ఈ వ్యాఖ్యల్ని బ్రిటిష్ మీడియా ప్రచురించింది. ఈ కథనాలను మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సీఈవో జూలియా మోర్లే ఖండించారు. ఆ వాదనలు నిరాధారమైనవని పేర్కొన్నారు. ఆమె వ్యాఖ్యలను ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ సైతం తోసిపుచ్చారు.

# జపాన్‌ను అధిగమించి..

## నాలుగో ఆర్థిక శక్తిగా భారత్: నీతి ఆయోగ్ సీఈఓ

మొదటిపేజీ తరువాయి
ప్రపంచంలో జపాన్‌ను అధిగమించి భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని నీతి ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం వెల్లడించారు. దేశ స్థూల దేశీయోత్పత్తి 4 ట్రిలియన్ డాలర్లకు చేరుకోవడంతో అమెరికా, చైనా, జర్మనీ తర్వాత స్థానంలో నిలిచిందన్నారు. పదో నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ అస్థిరత, సవాళ్ల నేపథ్యంలో భారత ఆర్థిక వ్యవస్థ స్థిరంగా కొనసాగుతూ ఒక మార్గదర్శిగా నిలుస్తోందని పేర్కొన్నారు. పెట్టుబడులకు గమ్యస్థానంగా దేశం ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తుండటంతో ఈ ఘనత సాధ్యమైందన్నారు.దేశ ఆర్థిక వృద్ధిని తెలియజేసే ఐఎంఎఫ్ అంచనాలను ఉటంకిస్తూ..అమెరికా, చైనా, జర్మనీ మాత్రమే ప్రపంచ ఆర్థిక ర్యాంకింగ్స్‌లో మనకంటే ముందు ఉన్నాయని అన్నారు. ఇదే విధంగా మనం ముందుకు సాగితే మరో మూడేళ్లలో జర్మనీని దాటుకొని.. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని పేర్కొన్నారు. ఇందుకోసం మూలధన వ్యయాల పెంపు, సులభతర వ్యాపార నిర్వహణ, వ్యాపార నిర్వహణ ఖర్చులు తగ్గడం, కార్మికులతో తయారీకి ప్రాధాన్యం, ప్రపంచ మార్కెట్‌పై దృష్టి సారించడం వంటి చర్యలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రస్తుతం వృద్ధి చెందుతున్న దేశీయ డిజిటల్ మార్కెట్.. రాబోయే దశాబ్ద కాలంలో భారత చాలా కీలకమన్నారు.మరోవైపు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఇదే విషయాన్ని 'ఎక్స్' వేదికగా తెలిపారు. వికసిత్ భారత్ వైపు ఇది అతిపెద్ద అడుగు అని పేర్కొన్నారు. దీన్ని సాకారం చేసిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. కొన్నేళ్లలోనే భారత్ మూడో ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆ రాష్ట్రాల అనుభవాలు వింటుంటే అద్భుతంగా ఉంది: ప్రధాని మోదీ ట్వీట్

మొదటిపేజీ తరువాయి
ఈ భేటీలో పరిశుభ్రత, పారిశుద్ధ్యం, ఆరోగ్య సంరక్షణ, యువత సాధికారత, వ్యవసాయం, సాంకేతికత వంటి కీలక రంగాల్లో బలమైన వ్యవస్థను నిర్మించడంపై మాట్లాడినట్లు పేర్కొన్నారు.

### ఉత్తమ పాలనా పద్ధతులు అవలంబించండి: ప్రధాని సూచన

తమ ప్రభుత్వం చేపట్టనున్న కుల గణన దేశంలో వెనుకబడిన, అణగారిన వర్గాలను అభివృద్ధి దిశగా తీసుకొచ్చేందుకు ఓ కీలక అడుగు అని ప్రధాని మోదీ అన్నట్లు సమాచారం. 'ఆపరేషన్ సిందూర్' విజయం దేశం స్వావలంబన దిశగా సాధించిన విజయాలను పునరుద్ఘాటించిందని, ఇది దేశీయ రక్షణ సాంకేతికత కచ్చితత్వాన్ని చాటిచెప్పిందని పేర్కొన్నారు. ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో ఉత్తమ పాలనా పద్ధతులను అవలంబించాలని ప్రధాని సూచించారు.
ఈ భేటీ అనంతరం భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మీడియాతో మాట్లాడారు. 'ఎన్డీయే కూటమి కుల రాజకీయాలను నమ్మదు.. కానీ, కుల గణన వివిధ రంగాలలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి దోహదపడుతుంది' అని పేర్కొన్నారు. ఈ భేటీలో సాయుధ బలగాల ధైర్యసాహసాలను, ప్రధాని మోదీ నాయకత్వ పటిమను ప్రశంసిస్తూ నేతలంతా తీర్మానం చేశారు. ఆపరేషన్ సిందూర్‌పై తీర్మానాన్ని రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ, శివసేన నేత, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే ప్రతిపాదించగా.. కులగణనపై తీర్మానాన్ని హరియాణా సీఎం నాయబ్ సింగ్ సైనీ ప్రతిపాదించారు.
ఆపరేషన్ సిందూర్ భారతీయుల ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని ఈ తీర్మానంలో పేర్కొన్నారు. మోదీ సాయుధ బలగాలకు మద్దతు ఇచ్చారంటూ ఆయన నాయకత్వాన్ని ప్రశంసించారు. ఆపరేషన్ సిందూర్.. ఉగ్రవాదులు, వారికి మద్దతు తెలిపేవారికి తగిన సమాధానమని పేర్కొన్నారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయినవారికి నివాళులర్పించారు. మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి మొదటి వార్షికోత్సవం, సుపరిపాలన అంశాలపైనా ఈ భేటీలో ప్రధానంగా చర్చించినట్లు తెలిసింది.

# కవిత లేఖ..
## కేసీఆర్‌తో కేటీఆర్ భేటీ

మొదటిపేజీ తరువాయి
ఇటీవల కేసీఆర్‌కు, ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత అంతర్గతంగా లేఖ రాసిన సంగతి తెలిసిందే. ఆ లేఖ బహిర్గతం కావడం, ఆ తర్వాత ఆమె మీడియాతో మాట్లాడుతూ ' కేసీఆర్ దేవుడు.. కానీ, ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయి' అంటూ వ్యాఖ్యానించడం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలోనే కేసీఆర్, కేటీఆర్ భేటీ అయినట్లు సమాచారం. జూన్ 1న అమెరికాలోని ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు కేటీఆర్ ఈ నెల 28న వెళ్లనున్నారు. ఈలోగా పార్టీ పరంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకల నిర్వహణపై కార్యాచరణ రూపొందించేందుకు వీలుగా కేసీఆర్‌తో ఆయన చర్చించే అవకాశముంది.

## విచిత్ర వాతావరణం:
## రోహిణి కార్తెలో భారీ వర్షాలు...!

మొదటిపేజీ తరువాయి
రోహిణికార్తెలో ఎండలు రోళ్లు పగిలేలా ఉంటాయని నానుడి . సూర్యభగవానుడు రోహిణి నక్షత్రంలో ఉన్న సమయంలో రోజు రోజుకు వేడి పెరుగుతుంది. ఈ



కాలంలో ఎండలకు రోళ్లు, రోకళ్లు పగులుతాయని పెద్దలు చెప్పిన విషయం మన మనలో మెదలాడుతూ ఉంటుంది. ఈ ఏడాది రోహిణి కార్తె మే 25 న ప్రారంభమైంది. అయితే ఈ ఏడాది అకాల వర్షాలు, అల్పపీడనం కారణంగా వేసవి కాలం.. వర్షాకాలంగా మారింది.
ఈ ఏడాది ( 2025) మే 25 ఆదివారం నుంచి రోహిణి కార్తె ప్రారంభమైంది. ఈ ఏడాది 8 రోజులు ముందుగానే నైరుతి రుతుపవనాలు కేరళను తాకడంతో ఇప్పుడు ఆ పరిస్థితి లేనట్లే కనిపిస్తోంది. మరో 2-3 రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లోకి అవి ప్రవేశించడంతో రోళ్లు పగిలే ఎండలు ఉండవని భావిస్తున్నారు.
ఈ ఏడాది ( 2025) వేసవికాలం తన సంప్రదాయ లక్షణాలను వదిలేసినట్లుగా కనిపిస్తోంది. రోళ్లు .. రోకళ్లు పగిలేలా ఎండలు ఉండాల్సిన పరిస్థితి .. అయితే దానికి విరుద్ధంగా వానలు కురుస్తుండటంతో విచిత్ర వాతావరణం నెలకొంది. రోహిణి కార్తెలో వానలు కురుస్తుండటంతో వేసవికాలంలో వర్షాకాలం వాతావరణం ఏర్పడింది. మే 25 న రోహిణి కార్తె ప్రారంభమైనా, తాపత్రయానికి బదులు చల్లదనమే అధికంగా కనిపిస్తోంది.
వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం ... ఇప్పటికే నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయని ప్రకటించింది. వీటి ప్రభావంతో వేడి తగ్గిపోయి వర్షాలు కురవడంతో రైతన్నలు వ్యవసాయ పనులకు శ్రీకారం చుడుతున్నారు. అయితే అకా వర్షాల కారణంగా భూమి సారంలో తేడా వచ్చే అవకాశం ఉందని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు.
ఈ మధ్య కాలంలో నెలలు నిండకుండా ప్రసవాలు జరిగినట్టు..ఈ ఏడాది (2025) నెల రోజులు ముందుగానే వర్షాకాలం ప్రారంభమైంది. ఇప్పుడు వర్షాలు పడి... సరైన సమయంలో వర్షాలు పడకపోతే పరిస్థితి ఏంటని ఆందోళన వ్యక్తమవుతోంది. ఖరీఫ్? పంటను సాగుచేసే వారు.. వాతావరణంలో మార్పులు ఎలా ఉన్నా.. వారి జాగ్రత్తలో వారు ఉండటం మంచిది.. మరి రోహిణి కార్తెలో వర్షాలు రైతన్నలకు ఎంతవరకు మేలు చేకూరుతుందో వేచి చూడాలి. . .

# మహిళతో యూపీ బీజేపీ జిల్లా అధ్యక్షుడు

**- అవాంఛనీయ ప్రవర్తనతో సస్పెండ్, వీడియో వైరల్**

**- సంజయ్ సింగ్, గ్రౌండ్ జీరో పత్రిక లక్నో సౌజన్యంతో**

బీజేపీ నేత ఒకరు మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించాడు. మహిళా కార్యకర్తను రాత్రి వేళ పార్టీ కార్యాలయంలోకి తీసుకెళ్లాడు. ఉత్తర్ ప్రదేశ్ లోని గోండా జిల్లా పార్టీ అధ్యక్షుడు పై అంతస్తులోని గదిలోకి వెళ్లే ముందు ఆ మహిళను కౌగిలించుకున్నాడు. సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.బీజేపీ పాలిత ఉత్తరప్రదేశ్‌లో ఈ సంఘటన కలకలం రేపింది.ఏప్రిల్



12న రాత్రి 9.30 గంటల సమయంలో గోండా జిల్లా బీజేపీ అధ్యక్షుడు అమర్‌కిషోర్ బామ్ బామ్, ఒక మహిళా కార్యకర్తతో కలిసి కారులో పార్టీ కార్యాలయానికి చేరుకున్నాడు. మెట్ల వద్ద ఆమెను కౌగిలించుకున్నాడు. ఆ తర్వాత ఆ మహిళతో కలిసి పై అంతస్తులోని గదిలోకి వెళ్లాడు.ఈ వీడియో క్లిప్ వైరల్ అయింది.బిజెపి నాయకత్వం ఈ సంఘటన పై విచారణ చేపట్టింది.వెంటనే అమర్ కిషోర్ ను పార్టీ సభ్యత్వం నుండి, పార్టీ జిల్లా నాయకత్వ బాధ్యతలనుండి తప్పించింది. బీజేపీ పార్టీ కార్యాలయంలోని సీసీటీవీలో ఇది రికార్డ్ అయ్యింది. దీంతో ఈ వీడియో క్లిప్ తాజాగా వైరల్ అయ్యింది.మరోవైపు ఈ వైరల్ వీడియోపై బీజేపీ నేత బామ్ బామ్ స్పందించారు. ఈ వీడియోలో ఉన్నది తానేనని ఒప్పుకున్నారు.ఇది ఏప్రిల్ 12 నాటిదని తెలిపారు. ఆ రోజు మహిళా కార్యకర్త అకస్మాత్తుగా అనారోగ్యానికి గురైందని చెప్పారు. దీంతో పార్టీ కార్యాలయంలో విశ్రాంతి తీసుకోవాలని చెప్పానని అన్నారు.కాగా, మానవతా దృక్పథంతో ఆ మహిళకు సహాయం చేసినట్లు బామ్ బామ్ తెలిపారు. అయితే తనపై కుట్రతో ఇలా చేస్తున్నారని ఆరోపించారు.

**'పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నేను కొనసాగడం ఇష్టం లేని వ్యక్తులు పన్నిన కుట్ర ఇది.**
**కొంతమంది నా ప్రతిష్టను దెబ్బతీసేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నారు.**
**ఈ వీడియో వైరల్ వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయి' అని ఆయన అన్నారు.**

# అదృష్టమంటే ఇదేరా...



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి మేడ్చల్**

చెన్నైకి చెందిన రిటైర్డ్ ఇంజినీర్ శ్రీరామ్ రాజగోపాలన్‌ను అదృష్టం వరించింది.యూఏఈకి చెందిన 'ఎమిరేట్స్ డ్రా'లో ఏకంగా రూ.225 కోట్ల జాక్‌పాట్ కొట్టారు. శ్రీరామ్ 1998లో సౌదీ అరేబియాకు వెళ్లి స్థిరపడ్డారు. 2023లో రిటైరై ఇండియాకు వచ్చేశారు. భార్య, ఇద్దరు పిల్లలతో ఉంటున్నారు.మార్చి 16న తన పుట్టినరోజు సందర్భంగా లాటరీ టికెట్ కొన్నానని, ఇంత భారీ మొత్తం వస్తుందని ఊహించలేదని ఆయన చెప్పారు.

దృష్టికి అందనిదే "అదృష్టం".

# ఆపరేషన్ సింధూర్..శత్రువు గుండెల్లో ఫిరంగి

**- భారతీయుల హృదయాల్లో రగిలిన మంటల ప్రతిరూపం**

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**

ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవడంతో జాతీయ జెండాలను పట్టుకొని అమర జవాన్లకు జోహార్లు తెలియజేస్తూ భారత్ మాతాకీ జై అంటూ వందేమాతరం నినాదాలతో కొత్త బస్టాండ్ నుండి పాత బస్టాండ్ వరకు తిరంగా యాత్ర ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండల బిజెపి అధ్యక్షులు బాయి లింగారెడ్డి మాట్లాడుతూ.ప్రజల్లో దేశభక్తిని విజయ ఉద్దేశంతో చేపట్టిన యాత్రకు విశేషమైన స్పందన లభించింది అన్నారు.దేశభక్తి నినాదాలతో, కార్యకర్తల ఉత్సాహంతో యాత్ర సందడిగా సాగింది. తిరంగా యాత్ర అమరులకు ఘన నివాళి, ఆపరేషన్ సింధూర్ దేశ ప్రజలందరికీ గర్వకారణమైన విజయం.దేశ భద్రతను కాపాడేందుకు త్రివిధ దళాల బలాన్ని, సంకల్పాన్ని ఈ ఆపరేషన్ చాటిందని అన్నారు. ఈ అఖండ విజయానికి




దేశం మొత్తం సెల్యూట్ చేస్తున్నందున, ప్రజలు అందరూ మన సాయుధ దేశాలకు సమిష్టిగా కృతజ్ఞతాభినందనలు తెలియజేస్తున్నారు.ఆపరేషన్ సింధూర్ అఖండ విజయం సాధించడం వల్ల దేశ సాయుధ దళాల శౌర్యం,ధైర్యం మరియు త్యాగాలను గౌరవించడానికి తిరంగాయాత్ర ప్రజల భాగస్వామ్యంతో చేపట్టే ఒక గొప్ప విజయ యాత్ర, ఈ యాత్రలో అందరూ భాగ్యస్వాములు కావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి పిసు రాజేందర్, ప్రధాన కార్యదర్శులు సుంచు రణధీర్, పంతంగి వెంకటేష్,జిల్లా నాయకులు శ్రీధర్ రెడ్డి,గోపాల్, ఉపాధ్యక్షులు తిరుమల చారి,కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి శేఖర్, బీజేవైఎం అధ్యక్షులు నవీన్ రెడ్డి, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి పుస్తెమ్ రాజ రెడ్డి, ఉపాధ్యక్షులు మహేందర్, శిరీష్, SC మోర్చా అధ్యక్షులు సురేష్, బూత్ అధ్యక్షులు శ్రీకాంత్,నాయకులు గోపాల్, వాళ్గాట్ పవన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**




జపాన్‌ను అధిగమించి భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు.మరోవైపు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఇదే విషయాన్ని 'ఎక్స్' వేదికగా తెలిపారు.వికసిత్ భారత్ వైపు ఇది అతిపెద్ద అడుగు అని పేర్కొన్నారు. దీన్ని సాకారం చేసిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు.

# కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గా సందీప్



**కరపత్రం కోరుట్ల టౌన్**

**కోరుట్ల, మే 25:**
పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గా సందీప్ నియమితులయ్యారు. ప్రస్తుతం అదే కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న ఆయనను ఎఫ్ఎసి, Full Additional Charge ప్రిన్సిపాల్ గా నియమిస్తూ కళాశాల విద్యా కమిషనరేట్ నుండి కమీషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# గుండెపోటుకు గురై కాంగ్రెస్ నాయకుడు మృతి

**కరపత్రం ప్రతినిది ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి :**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ధారా బాలరాజు (52) ఆదివారం ఉదయం గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ఆదివారం ఉదయం ద్విచక్ర వాహనం పై ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో బండిమీద నుంచి కింద పడినట్లు సమాచారం.దీనిని గమనించిన స్థానికులు, కుటుంబ సభ్యులు హుటాహుటిన మధిరలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలిసింది. ఆత్కూరు గ్రామంలో ఆర్ఎంపీ వైద్యునిగా జీవన ప్రస్థానాన్ని ప్రారంభించిన దారా బాలరాజు సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు.తొలుత మాజీ కేంద్ర మంత్రి ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి అనుచరునిగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఈయన ఆ తర్వాత 2009 నుండి మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ముఖ్య అనుచరులుగా కొనసాగుతున్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీలో పదవి చేపట్టిన ఎస్సీ సెల్ మండల బాధ్యతలు నేటి వరకు ఆయనే కొనసాగిస్తుండడం తెలిసిందే. డిప్యూటీ సీఎం అనుచరునిగా కోట్ల రూపాయల నిధులతో ఆత్కూరు గ్రామ అభివృద్ధిలో, పార్టీ విస్తరణలో ప్రజా సంక్షేమ పథకాల అమల్లో నాయకునిగా ప్రజల మధ్య



ప్రతినిధిగా తనకంటూ ప్రత్యేకతను సాధించుకున్నారు. మధిర మండలంలో జరిగే పార్టీ కార్యకలాపాలలో తాను పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులలో ఒకనిగా తన స్థానాన్ని పదిల పరుచుకున్నారు. దారా బాలరాజు మృతి చెందాడన్న వార్త కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఆత్కూరు గ్రామంలో ఆయన కుటుంబంలో విషాదఛాయలు నింపాయి. ఈయనకు భార్య ఇరువురు కుమారులు ఉన్నారు.దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన డిప్యూటీ సీఎం ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధారా బాలరాజు ఆకస్మిక మృతి పట్ల డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, సతీమణి మల్లు నందిని దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ విషయం పై కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడిన వారు మధ్యాహ్నంలోగా మధిరకు రానున్నట్లు సమాచారం.కాంగ్రెస్ పార్టీ సంతాపం.. దారా బాలరాజు ఆకస్మిక మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు. మండల పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మిరియాల వెంకట రమణ గుప్తా, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నిడమానూరు వంశీ, మాజీ జెడ్పీటీసీ సూరం శెట్టి నాగభూషణం, కర్నాటి రామారావు, పాటిబండ్లసత్యంబాబు, అద్దంకి రవి, మల్లాది వాసు, రంగా హనుమంతరావు లతో పాటు పలువురు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. అలాగే పార్టీకి చెందిన నాయకులు శీలం వెంకటరెడ్డి, మిరియాల కాశి, తలుపుల వెంకటేశ్వర్లు, మైలవరపు చక్రి, కొన దనికుమార్, మునుగోటి వెంకటేశ్వర్లు, అనిల్ కుమార్ నెహ్రూ, కరివేద సుధాకర్ తో పాటు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు గ్రామస్తులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించిన వారిలో ఉన్నారు. ఆత్కూరు గ్రామంలో ఆయన నివాసం వద్ద విషాద ఛాయలు నెలకొన్నాయి.

# చిన్నారిని ఆశీర్వదించిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి

**కరపత్రం ప్రతినిధి తాండూరు (మే25)**

తాండుర్ మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి కూతురు సారి ఫంక్షన్ లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి దంపతులు మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీశైల్ రెడ్డి వీరితో పాటు బషీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి,పట్లోళ్ల నర్సిములు, శ్రీనివాస్ రెడ్డి,రమేష్ తధీతరులు పాల్గొన్నారు.

# వేడుకగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళం

**ఒంటిమిట్ట, కరపత్రం ప్రతినిది,మే 25:**

ఒంటిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన 1993-94 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వేడుకగా సాగింది. 30 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు, ఆనాటి ఉపాధ్యాయులతో కలిసి కార్యక్రమంలో పాల్గొనగా చిరునవ్వుల పలుకరింపులు, ఆత్మీయ ఆలింగనాలతో కార్యక్రమం సందడిగా సాగింది. తొలుత కార్యక్రమానికి విచ్చేసిన ఆనాటి ఉపాధ్యాయ బృందాన్ని పూర్వ విద్యార్థులు బాణాసంచా వెలుగుల మధ్య వేద మంత్రాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అమరులైన ఉపాధ్యాయులు లూర్తురెడ్డి, నిర్మల తదితరులతో పాటు మరణించిన విద్యార్థులను గుర్తుకు చేసుకొని నివాళులర్పించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. వెంకట లక్ష్మమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ




అమె అదేస్థానంలో ఉంటూ విద్యార్థుల ఉన్నతిని కోరుకునే ఉపాధ్యాయుడి పట్ల విద్యార్థులకు ఎనలేని గౌరవం ఉంటుందన్నారు. అంతటి గౌరవాన్ని అందిస్తున్న ఆనాటి విద్యార్థులకు ఆయన ఆశీస్సులు అందించారు. అనంతరం ఉపాధ్యాయులు బాలమ్మ, సాంబశివారెడ్డి, నారాయణరెడ్డి, గోపికృష్ణ, విజయకుమార్, రాజంపేట మేజిస్ట్రేట్ పసుపులేటి శంకర్, వైసీ సుబ్బరాయుడు, భారతి తదితర ఉపాధ్యాయులందరూ మాట్లాడి విద్యార్థులను ఆశీర్వదించారు. అనంతరం విద్యాబుద్ధులు చెప్పి తమ ఉన్నతికి సహకరించిన ఉపాధ్యాయులను ఆనాటి విద్యార్థులు ఘనంగా సత్కరించారు. మరువలేని మధురజ్ఞాపకం అంటూ అందరూ కలిసి గ్రూప్ ఫోటో దిగారు. కార్యక్రమంలో సుబ్బారెడ్డి, నాగరాజు,గణేష్, పెంచలయ్య, సుబ్బారామిరెడ్డి, మురళి రెడ్డి, బాలా త్రిపుర సుందరి, గౌసియా, హైమావతి తదితరులు సమన్వయం చేశారు

# రాక్ వుడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవం

- **ముఖ్యఅతిథులు హాజరై ప్రారంభించిన గోలి పింగల్ రెడ్డి,పొట్టోల శ్యామ్ గౌడ్**

**కరపత్రం ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా (మే.25)**

బీబీనగర్ మండలం రాఘవపురం గ్రామంలో రాక్ వుడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,స్కూల్ చైర్మన్ రామానాయుడు.ఈ ప్రారంభోత్సవంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,మాజీ జెడ్పీటిసి సంధిగారి బసవయ్య గౌడ్,మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్,మాజీ ఎంపిటిసిలు బండారి ఆగమయ్య గౌడ్ ,బొమ్మగోని బసవయ్య గౌడ్,పంజాల వెంకటేష్ గౌడ్,భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆల్వా మోహన్ రెడ్డి,మాజీ సర్పంచులు బెజ్జంకి నరేందర్ రెడ్డి,రక్తాని కృష్ణ,మన్నె రాజేందర్,యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి,పింగల్ అన్న సేవాదళ్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్,అధ్యక్షులు ఎండి మోయిన్,తుమ్మల నరసింహారెడ్డి,అంబటి చంద్రయ్య,వాకిటి యాదిరెడ్డి,ఆల్వా రామకృష్ణారెడ్డి,బీబీనగర్ మండల వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామాల పెద్దలు,విద్యార్థుల తల్లిదండ్రులు,బీబీనగర్ మండలం పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న పట్నం - మల్లన్న ఒగ్గు కథ పై అవగాహన...!





**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలోని పర్వతాల మల్లిఖార్జున స్వామి ఆలయంలో ఆదివారం భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో మల్లన్న పట్నం - మల్లన్న ఒగ్గు కథ పై యువకులకు అవగాహన కల్పించారు. మల్లన్న పట్నం ఎలా వేయడం.. మల్లన్న ఒగ్గు కథ ఎలా చెప్పాలి, డోలు, జగ్గు, తాళాలు ఎలా వాయించాలి అనే వాటిపై ఒగ్గు కళాబృందం అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా వీడియో చిత్రీకరణ చేశారు. సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా యువతరానికి పట్నాలు వెయడం, ఒగ్గు కథ చెప్పడం, డోలు, జగ్గు, తాళాలు వాయించడం పై అవగాహన కల్పించినట్లు కార్యక్రమం నిర్వాహకులు తెలియజేశారు. ఒగ్గు బీర్ల సంఘం జిల్లా అధ్యక్షులు కుంట సదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలాబోయిన చిన్న తిరుపతి ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ శేవ్వ శంకరయ్య, పర్వతాల మల్లిఖార్జున స్వామి ఆలయ చైర్మన్ ఎలాబోయిన కుమార్, ఒగ్గు కళాకారులు ఎలాబోయిన కొమురయ్య, ఎలబోయిన పెద్ద రాములు, ఎలాబోయిన చిన్న రాములు, ఎలాబోయిన రమేష్, ఎలాబోయిన మల్లయ్య, ఎలాబోయిన మనోహర్, ఎలాబోయిన రామ్మూర్తి, ఎలాబోయిన లక్ష్మణ్, ఎలాబోయిన నగేష్, నరేష్, సురేష్, రాహుల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వెల్లువిరిసిన మతసామరస్యం

**- అంజన్న స్వాములకు ముస్లిం వ్యక్తి బియ్యం, పప్పు విరాళం**



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని మే 25:** మతసామరస్యం వెల్లువిరిసింది. మతాన్ని విషంతో కలిపి చిమ్ముతున్న ఈ రోజుల్లో.. ఓ ముస్లిం వ్యక్తి మత సామరస్యాన్ని చాటి సబ్ కా మాలిక్ ఏక్ హై అని నిరూపించాడు. గోదావరిఖని గాంధీనగర్ కు చెందిన సివిల్ కాంట్రాక్టర్ సయ్యద్ ఇంతియాజ్ స్థానిక రామ మందిరంలోని అంజన్న స్వాములకు ఆదివారం నిత్యావసర వస్తువులను విరాళంగా ఇచ్చాడు. ఆయుదుగురు స్వాములు వంట చేసుకోడానికి 20 కిలోల బియ్యం, పప్పు, ఇతర వస్తువులను అందజేశాడు. అంజన్న స్వామి దీవెనలు తీసుకున్నాడు. కాగా ఇంతియాజ్ ను పలువురు అభినందించారు.

# పెళ్లిరోజున ఆపన్న హస్తం



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని మే 25:**
గోదావరిఖని కాకతీయ నగర్ లో నివాసముండే పాషా అనే నిరుపేద కుటుంబానికి భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాషా భార్య గత 12 సంవత్సరాలుగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ ఇటీవల మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకురాలు నసీమా తమ సంస్థ ద్వారా గోదావరిఖనికి చెందిన లతా-రామ్మోహన్ వివాహ వార్షికోత్సవ సందర్భంగా రూ.5 వేలను అందజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని మనసారా కోరుకుంటూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ ముస్తఫా, కాంగ్రెస్ నాయకులు గట్ల రమేష్, సామాజిక స్వచ్ఛంద సేవకులు బొల్లం మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వంశీకృష్ణకు ప్రోటోకాల్ ఇవ్వలేదని అడిగితే నిందలా...?

- దేవాదాయ శాఖ అధికారులను ప్రశ్నించారే తప్ప మంత్రి శ్రీధర్ బాబు పేరు ఎక్కడా ప్రస్తావించలేదు
- వివేక్ ఎస్సీ వర్గీకరణను ఎక్కడా అడ్డుకోలేదు... మాలలకు న్యాయం చేయాలని కోరారు
- ఐఎన్టీయూసీ యూనియన్ ను భ్రష్టు పట్టించిందే జనక్ ప్రసాద్
- కాంగ్రెస్ లీడర్లు పి.మల్లికార్జున్, కోటేశ్వర్లు




**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

పెద్దపల్లి లోక్ సభ సభ్యుడు గడ్డం వంశీకృష్ణకు సరస్వతీ పుష్కరాల సందర్భంగా ప్రోటోకాల్ పాటించలేదని, రాష్ట్ర దేవాదాయ శాఖ ముద్రించిన ప్లెక్సీలో ఎంపీ వంశీకృష్ణ పొటోను వాడలేదని, ఆయనకు కనీస ఇన్విటేషన్ ఇవ్వలేదని అడితే కాకా ఫ్యామిలీపై నిందలు మోపుతారా..? అంటూ కాంగ్రెస్ లీడర్లు పి.మల్లికార్జున్, రాచకొండ కోటేశ్వర్లు ప్రశ్నించారు. ఆదివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. దేవాదాయ శాఖ ఆఫీసర్లను ప్రశ్నిస్తూ పలు చోట్ల కాంగ్రెస్ లీడర్లు కార్యక్రమాలు చేశారే తప్ప ఎక్కడా మంత్రి శ్రీధర్ బాబు పేరును ప్రస్తావించలేదన్నారు. కానీ ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఆదేశాలతో కొందరు చెంచాగిరి చేసే ఐఎన్టీయూసీ లీడర్లు పనిగట్టుకుని కాకా ఫ్యామిలీపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, ఇది సరైంది కాదన్నారు. ఎస్సీ వర్గీకరణను చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఎక్కడా అడ్డుకోలేదని, కేవలం మాలలకు న్యాయం చేయాలని ఆయన కోరారన్నారు. రామగుండంలో మూతపడ్డ ఎరువుల ఫ్యాక్టరీకి రూ.10 వేల కోట్ల మారటోరియమ్ ఇప్పించి తిరిగి తెరిపించిన ఘనత వివేక్దనే విషయం అందరికి తెలుసన్నారు. అలాగే జైపూర్ లో సింగరేణి ఆధ్వర్యంలో పవర్ ప్లాంట్ ఏర్పాటు, రామగుండం రైల్వే స్టేషన్ కు వెళ్ళే దారిలో ప్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కాకా ఫ్యామిలీతోనే సాధ్యమైందని గుర్తు చేశారు. అధికారంలో లేకపోయినా విశాక చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేశారని తెలిపారు. కాగా సింగరేణిలో ఐఎన్టీయూసీ యూనియన్ గుర్తింపు సంఘంగా గెలవకపోవడానికి జనక్ ప్రసాదే కారణమని విమర్శించారు. కొత్తగూడెం, మణుగూరు ఏరియాలలో జనక్ ప్రసాద్ ప్రచారం చేయకపోవడం వల్లనే అక్కడ యూనియన్ గెలిచిందన్నారు. మొత్తంగా యూనియన్ ను ఆయనే భ్రష్టు పట్టించారని పేర్కొన్నారు. డబ్బులు ఇచ్చిన వారికే పదవులు అప్పగిస్తున్నారని, నియంతృత్వ పోకడలతో వెళుతూ ఎమ్మెల్యేలను కూడా ఖాతరు చేయడం లేదన్నారు. వాస్తవంగా ఐఎన్టీయూసీ యూనియన్ కు రాష్ట్ర అధ్యక్షుడిగా వెంకట్రావు వ్యవహరించిన సమయంలో జనక్ ప్రసాద్ మరో యూనియన్ పెట్టేందుకు పూనుకున్నాడన్నారు. ఆయన సారధ్యంలో ఉన్న స్టాప్ అండ్ వర్కర్స్ యూనియన్ కు జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి అప్లియేషన్ ఇవ్వలేదని, కానీ వివేక్ వెంకటస్వామి చొరవ తీసుకుని బోపాల్ లో జరిగిన మీటింగ్ లో కాంగ్రెస్ అధినేత దిగ్విజయ్ సింగ్ తో మాట్లాడి జనక్ ప్రసాద్ యూనియన్ కు గుర్తింపు ఇచ్చేలా చేశారన్నారు. దీనికి ప్రస్తుతం ఉన్న లీడర్ గుమ్మడి కుమారస్వామే సాక్ష్యమని తెలిపారు. ఇంత సహకారం అందించినా జనక్ ప్రసాద్ కావాలని కొందరి మెప్పు పొందేందుకు తన అనుచరగణంతో వివేక్ వెంకటస్వామిపై లేనిపోని ఆరోపణలు చేయిస్తున్నారని వారు మండిపడ్డారు. జనక్ ప్రసాద్ సింగరేణిలో ఐ ఎన్ టీ యూ సీ యూనియన్ అభివృద్ధి కోసం ఇప్పటి వరకు ఏం చేయలేదని విమర్శించారు. మినిమమ్ వేజ్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ గా రాష్ట్రంలో కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలను పెంచాల్సింది పోయి తగ్గించారని, ఇది కార్మికులకు తీరని ద్రోహం చేసినట్టే అవుతుందన్నారు. కాకా ఫ్యామిలీపై విమర్శలు చేసిన శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన కాంపెల్లి సమ్మయ్య ఎన్నికల సమయంలో ఎన్ని పార్టీలు, యూనియన్లు తిరిగారో, గోదావరిఖనికి చెందిన వడ్డేపల్లి దాస్ తాను పనిచేసే చోట ఏం చేశారో కార్మికులందరికి తెలుసన్నారు. కాకా ఫ్యామిలీ వల్లనే మీరు లీడర్లు అయ్యారనేది గుర్తించుకోవాలని పేర్కొన్నారు. ఎవరి మెప్పు కోసమో కాకా ఫ్యామిలీపై లేనిపోని విమర్శలు, ఆరోపణలు చేస్తే కార్యకర్తలు ఊరుకునేది లేదని వారు ప్రకటించారు. ఈ మీటింగ్ లో లీడర్లు పాకాల గోవర్ధన్ రెడ్డి, కామ విజయ్, తిప్పారపు మధు, మల్లేష్ యాదవ్, వాసర్ల సురేందర్, ఎండి రఫిక్, మాదాసు విజయ్, రాజేందర్, విజయ్ రావు, శ్రీకాంత్, శేఖర్, విజయ్, హకీమ్, దినేష్, శ్రీనివాస్, కృష్ణ, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు మునీర్ మరణం తెలంగాణకు తీరనిలోటు

**- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్**



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని మే 25:**
సింగరేణి మాజీ ఉద్యోగి, సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ ఉద్యమ సమయంలో సకలజనుల సమ్మెలో సింగరేణి విభాగానికి కన్వీనర్ గా, పలు సమాజ హిత ఉద్యమాలలో కీలక భూమిక పోషించిన మునీర్ మరణం పాత్రికేయ రంగానికే గాక తెలంగాణ సమాజానికి తీరనిలోటని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. మునీర్ పాత్రికేయుడిగా పనిచేస్తూ, కార్మిక పక్షపాతిగా అనేక సింగరేణి కార్మిక సమస్యలను ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చారని, చివరి వరకు పాత్రికేయులుగానే కొనసాగుతూ అనేక సామాజిక అంశాలను విశ్లేషిస్తూ ప్రజాసేవ చేశారన్నారు. ఆయన అకాల మరణం పట్ల తీవ్ర సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# ఉస్మానియా అభివృద్ధికి సహకరించడం సింగరేణికే గర్వకారణం

- తెలంగాణ ప్రాంత విద్యాభివృద్ధికి సింగరేణి పూర్తి సహకారం
- సీఎండీ ఎన్.బలరామ్



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

వందేళ్లకు పైగా సుదీర్ఘ చరిత్ర కలిగి అంతర్జాతీయ ఖ్యాతి గడించిన ఉస్మానియా యూనివర్సిటీలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో తరగతి గదుల నిర్మాణానికి సహకరించడం తమ సంస్థకు ఎంతో గర్వకారణంగా ఉందని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. తెలంగాణలో విద్యా రంగాన్ని ఆధునికీకరించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సింగరేణి సంస్థ తెలంగాణ ప్రాంతంలో విద్యాభివృద్ధికి తన వంతు సహకారాన్ని ఎప్పుడూ అందిస్తూ వస్తోందని పేర్కొన్నారు. ఆదివారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ శాఖ లో దాదాపు రెండు కోట్ల రూపాయల సింగరేణి సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన తరగతి గదుల కాంప్లెక్స్ ను ఆయన యూనివర్సిటీ ఉప కులపతి కుమార్ మొలుగారంతో కలిసి ప్రారంభించారు. సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలో ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో మైనింగ్ ఇంజినీరింగ్ కళాశాలను ప్రారంభించడానికి కూడా పూర్తిస్థాయిలో సహకరించిందని, అలాగే ప్రస్తుత ఉస్మానియాలోని మైనింగ్ ఇంజినీరింగ్ విభాగంలో సింగరేణి తరపున అధ్యాపకులను కేటాయించిందని, ప్రొఫెసర్ ఛైర్ పథకం కింద నిధులు కూడా కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. ఇవే కాకుండా పెద్దపల్లి జిల్లాలో జేఎన్టీయూ కళాశాల ఏర్పాటుకు పూర్తి సహకారం అందించినట్లు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ ఉప కులపతి కుమార్ మొగులారం మాట్లాడుతూ 13 దశాబ్దాల చరిత్ర గల సింగరేణి సంస్థ తెలంగాణ ప్రాంతానికి గర్వకారణమని, ఉస్మానియా యూనివర్సిటీకి సింగరేణి అందించిన ఆర్థిక సహాయం మరువలేనిదన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో మైనింగ్ బోధన తిరిగి ప్రారంభించేందుకు కూడా పూర్తి సహకారం అందించిందని కొనియాడారు. ఇకపై కూడా సింగరేణి తన సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.నరేశ్ రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితేందర్ కుమార్ నాయక్, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి.చంద్రశేఖర్, ఈసీఈ విభాగ అధిపతి ప్రొఫెసర్ డి.రామకృష్ణ, సింగరేణి అధికారులు ఎన్.భాస్కర్, జి.రమేశ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందనున్న సివిల్ జీఎంకు సన్మానం



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని మే 25:**
సింగరేణి సంస్థ కొత్తగూడెం కార్పోరేట్ లో జనరల్ మేనేజర్ సివిల్ గా విశిష్ఠ సేవలందించి ఈ నెల చివరిలో పదవి విరమణ పొందనున్న తిరుకోటి సూర్య నారాయణని ఆర్జి 1 జీఎం కార్యలయంలో ఆర్.జి 1 ఏరియా జీఎం లలిత్ కుమార్ అధ్యక్షతన వివిధ విభాగల అధికారులు వారిని పూలమాలలు మరియు బొకెలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్బంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కంపెనీలోనే కీలకమైన జిఎం సివిల్ గా వారు చేపట్టిన పలు కార్యక్రమాలు, అభివృద్ధి పనులను కొనియాడారు. పదవి విరమణ తరువాత వారి శేష జీవితం సుఖ సంతోశాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం గోపాల్ సింగ్, డిజీఎం పర్సనల్ కిరణ్ బాబు, ఇతర అధికారులు వెంకటేశ్వర్ రావు, ఆంజనేయులు, సాయి ప్రసాద్, కర్ణ, నాగేశ్వర్ రావు, వర ప్రసాద్, ధనలక్ష్మి బాయి, వీరా రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో ఘోర ప్రమాదం.. కారు ఢీకొని తల్లి, కుమారుడు మృతి

**రఘునాథపాలెం కరపత్రం ప్రతినిధి**




ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం బుడదంపాడు వద్ద ఘోర ప్రమాదం జరిగింది. రోడ్డు పక్కన తాటి ముంజలు కొంటున్న వారిపైకి కారు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కారేపల్లి మండలం జాస్తిపల్లికి చెందిన శారద(38), ఆమె కుమారుడు కార్తీక్ (13) అక్కడికక్కడే మృతి చెందారు. గాయపడిన తండ్రిని ఆసుపత్రిలో చేర్చి కారు డ్రైవర్ పరారయ్యాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.